ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 154

బుధవారం 4 డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD




07

## ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను విరాట్ కోహ్లి తిరిగి అందుకుంటాడు

# రండి తేల్చుకుందాం

## తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. కిషన్‌రెడ్డి ఎన్ని తెస్తారో చెప్పండి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కూడా అలాగే అవుతుందని చెప్పారు.

- మూసీలో పడుకుంటారా? మోదీ తెస్తారా?
- గత పాలకులు గొప్పలు చెప్పుకున్నారంతే..
- ప్రపంచంతో హైదరాబాద్ పోటీ..
- న్యూయార్క్, టోక్యోతో సమానంగా నడిపిస్తాం
- రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారం
- హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం
- హైదరాబాద్ రైజింగ్ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధించాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో



## కొత్తగా మూడు చట్టాలు జాతికి అంకితం

- సుప్రీం కోర్టు, న్యాయమూర్తులకు ప్రధాని ధన్యవాదాలు
- రాజ్యాంగం కన్న కలలను సాకారం చేయడానికి సరికొత్త నేర చట్టాలు వచ్చాయని అభివర్ణన

నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే.


**చండీఘడ్, రోమింగ్ న్యూస్:** బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో

మిగతా 2 లో

# హరీశ్‌రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు

- పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై ..
- తన ఫోన్ ట్యాప్ చేశారని సిద్దిపేటవాసి ఫిర్యాదు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అనూహ్య పరిణామం
- ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు





**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుపై కేసు నమోదైంది. ఆయనతోపాటు ఈ కేసులో ఇప్పటికే నిందితుడిగా ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో ఎఫ్ఎఆర్ నమోదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేయడంతో పాటు అక్రమంగా కేసు పెట్టి వేధించారని సిద్ధిపేట జిల్లాకు చెందిన చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదుతో పోలీసులు 120 (బీ), 386,409,506, రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల

మిగతా 2 లో


## ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి

- మేడ్చల్‌జిల్లా జవహర్‌నగర్ లో దారుణం
- చాక్లెట్‌ఆశ చూపి చిన్నారిపై అఘాయిత్యం
- నిందితుడిపై పోక్సో యాక్టు కేసు నమోదు

02

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు



# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం



- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శా తం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటు న్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం

మిగతా 2 లో

# శ్రీశైలంలో స్పర్శ దర్శనం... ఆర్జిత అభిషేకాల నిలుపుదల!!

## సామాన్య భక్తుల కోసం శ్రీశైలంలో దర్శన వేళల్లో మార్పులు

శ్రీశైలం,డిసెంబర్ 03 ( రోమింగ్ న్యూస్ ) శ్రీశైలమహాక్షేత్రాన్ని దర్శించే భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న కారణంగాను మరియు సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రద్దీరోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబ డ్డాయి. ఈ రోజులలో భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ప్రతీ శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవుదినములు మరియు వైదిక కమిటీవారు సూచించిన విశేషరోజులలో రూ.500/-ల రుసుముతో కల్పించబడుతున్న శ్రీస్వామివారి స్పర్శదర్శనం, రూ. 5000/-ల రుసుముతో నిర్వహిస్తున్న గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, రూ. 1500/-ల రుసుముతో నిర్వహిస్తున్న సామూహిక ఆర్జిత అభిషేకాలు, పూర్తిగా నిలుపుదల చేయబడ్డా యి. ఈ రోజులలో భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదేవిధంగా ఈ రోజులలో ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ప్రదోషకాలసేవలు కూడా నిలుపుదల చేయబడ్డాయి.కాగా ఈ రద్దీ రోజులలో శ్రీవృద్ధమల్లికార్జునస్వామివారికి జరుపబడుతున్న ఆర్జిత అభిషేకములు మరియు ఆలయంలో జరిగే అన్ని రకాల ఇతర ఆర్జితసేవలు యథావిధిగా కొనసాగుతాయి. ఈ రద్దీ రోజులలో అమ్మవారి ఆలయ ముఖ మండపంలో నిర్వహించు కుంకుమపూజలు కూడా నిలుపుదల చేయడం జరిగింది.ఆన్లైన్లో ఈ టికెట్లన్నింటిని కూడా నిలుపుదల చేయడం జరిగింది. ఇప్పటికే ఆన్లైన్ ద్వారా ఈ టికెట్లను పొందిన భక్తాదులకు మాత్రం ఆయా సేవలు నిర్వహించబడుతాయి. కాగా శ్రీశైలక్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరుగుతోంది. సగటున శని,ఆది, సోమవారాలలో 40 వేల మందిదాకా భక్తులు ఆలయానికి రావడం జరుగుతోంది.అదేవిధంగా మహాశివరాత్రి, ఉగాది మహోత్సవ సమయాలలో రోజుకు లక్ష మందిదాకా భక్తులు ఆలయాన్ని విచ్చేస్తున్నారు. రద్దీకారణంగా శని,ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, స్పర్శదర్శనం పొందే టికెట్ల సంఖ్య అధికంగా ఉంటోంది.స్పర్శదర్శనం టికెట్లు పొందిన భక్తులు మరియు సామూహిక అభిషేకసేవాకర్తలు స్వామివారిని దర్శించుకునే సందర్భంలో సాధారణ దర్శనాలను నిలుపుదల చేయవలసివస్తున్నది. ఈ కారణంగా సాధారణ భక్తులు దర్శనానికై అధిక సమయం వేచి ఉండాల్సి వస్తోంది. రద్దీరోజులలో సామాన్య భక్తుల దర్శనానికి కనీసం 5 నుంచి 6 గంటల సమయం పడుతోంది. దీనివలన కొన్ని సందర్భాలలో సాధారణ భక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా క్యూలైన్లలో తొక్కిసలాటలను కూడా నివారించవలసివున్నది.





## కొత్తగా మూడు చట్టాలు జాతికి అంకితం

మొదటి పేజీ తరువాయి

జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. డిజిటల్ ఆధారాలు, టెక్నాలజీ ఏకీకరణతో.. ఉగ్రవాదంపై పోరాడేందుకు సులువు అవుతుందని, ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షించాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలం నాటి మైండ్‌సెట్ నుంచి దేశ ప్రజలు బయటపడాలన్నారు.

## హరీశ్‌రావుపై ఫోన్‌ట్యాపింగ్ కేసు

మొదటి పేజీ తరువాయి


కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.

### ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి

**హైదరాబాద్, డిసెంబర్3:** హైదరాబాద్ నగరంలో మరో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ 16వ డివిజన్‌లో ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి జరిగింది. చాక్లెట్ ఆశ చూపి చిన్నారిని తన వశం చేసుకున్న పరమేశ్ (30) అనే వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఈ ఘటనలో బాధిత చిన్నారి ఏడుస్తూ ఇంటికి చేరుకోగా, ఆమెకు రక్తస్రావం జరుగుతుండటం గమనించిన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్నారి ఏమి జరిగింది అని తెలుసుకుని వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు జవహర్‌నగర్ పోలీసులను ఆశ్రయించారు. జరిగిన విషయం చెప్పడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి చిన్నారి వివరాల ఆధారంగా పరమేశ్‌ను అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిపై పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. నిందితుడిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. చిన్నారిపై జరిగిన ఈ అమానుష చర్యకు సంబంధించిన వార్త వెలుగులోకి రావడంతో ప్రజలు నిందితుడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడికి కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. లైంగిక దాడుల విషయంలో కుటుంబాలు, సమాజం మరింత జాగ్రత్తగా ఉండాలని, పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ అనుమానాస్పద వ్యక్తులతో సమీపంగా ఉండవద్దని పోలీసులు సూచించారు. ఈ ఘటన మరోసారి మహిళా, చిన్నారుల భద్రతపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.



# రండి తేల్చుకుందాం.. కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలో రైజింగ్ పేరుతో మంగళవారం "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు' నిర్వహించారు. హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలో పలు సుందరీకరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపుల ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ. 150 కోట్లతో పలు సుందరీకరణ పనులు చేపట్టారు. సీఎం చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీ ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారు. 7 ఫ్లైఓవర్లు, అండర్ పాసులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.



### ప్రపంచంతో హైదరాబాద్ పోటీ ..

గతేడాది డిసెంబర్ 3నే ప్రజాపాలనకు ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. రూ. 7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్ల తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాంలోనే హైదరాబాద్‌కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

### రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారం..

అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ. 38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయన్నారు. రూ. లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారు లకు హైడ్రాతో భయపడుతున్నారన్నారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటు న్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశారు. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్‌రెడ్డి గుడ్లప్పగించి చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

### హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం


చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో.. గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ. 35 వేల కోట్లు అవసరం అవుతాయన్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ. 35 వేల కోట్లు కావాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ. 7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టమన్నారు.. తెలంగాణకు మాత్రం నిధులు సాధించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏం చేసినా.. అడ్డుకుంటాం అంటే ఒప్పుకోమని హెచ్చరించారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.



# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

మొదటి పేజీ తరువాయి

కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొన సాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివృద్ధి చేశారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఐఎ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.



# హైడ్రాకు భారీగా నిధులు

**హైదరాబాద్,డిసెంబర్ 3 :** హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ. 50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్ఎంసీ(ఉఊఓఅ) పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. ల్గ÷డ్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝుళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆటపరికరాలను తిరిగి ఏర్పాటు చేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ, ఇతర పార్కు స్థలాల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయని, వాటిపై త్వరలోనే చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ఈ చర్యలతో బడంగ్‌పేటలో భూకబ్జాదారులకు గట్టి హెచ్చరిక వెళ్లిందని విశ్లేషకులు అంటున్నారు.








# అభివృద్ధి పథంలో ఆలేరు: బీర్ల ఐలయ్య

## ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎస్.వీ.ఎన్ స్టూడెంట్స్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం రోజు ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్ట ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. రాజగోపురం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం ప్రగతి ప్రజల్లో దూసుకెళ్తుంది అని చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలో సకల సౌకర్యాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రశంసించారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, నార్మల్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంధర్ గౌడ్, కాటబత్తిని ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్, ముకర్ల మల్లేష్ యాదవ్, బందారపు భిక్షపతి, పన్నీరు భరత్, ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా రానున్న నాలుగేళ్ల పాలన కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఆలేరు అభివృద్ధికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. ఎమ్మెల్యే గా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న బీర్ల ఐలయ్య చొరవ అభినందనీయమన్నారు.






















ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
4 డిసెంబర్
2024





# రాష్ట్రాన్ని దగా చేస్తున్న కాంగ్రెస్: డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



**విఫలమైనందుకా విజయోత్సవాలు**

**ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాలు ఇది కాంగ్రెస్ నైజం**

**భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ తీవ్ర విమర్శ**

భువనగిరి, రోమింగ్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురి చేస్తోందని...ఎలాంటి అభివృద్ధి చేయకపోయినా ప్రజా పాలన విజయోత్సవాలు చేసుకుంటున్నారని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రశ్నించారు.

బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 66 అబద్ధాలు చెప్పి 420 మోసాలతో అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పాటు పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చెయ్యడం లేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తారా ....? దిగి పోతారా అని ప్రశ్నించారు. భువనగిరి జిల్లాకి ఏమి చేశారని ఉత్సవాలు చేసుకుంటున్నారన్నారు. భువనగిరి పార్లమెంట్ కి ఏమీ చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.

గతంతో నేను ఎంపి గా ఉన్నప్పుడు బీజేపీ అండదండలతో ఎయిమ్స్ , కేంద్రీయ విద్యాలయం ,మాత శిశు సంక్షేమ హాస్పటిల్, ఇండస్ట్రియల్ పార్క్ , జాతీయ రహదారులు ఇలా చాలా చేశాను కానీ

బీజేపి లేకపోవడం వలన భువనగిరి పార్లమెంట్ బోసిపోయిందన్నారు.

**నో డెవెలప్మెంటల్**

కాంగ్రెస్ మంత్రులు పత్రికా ప్రకటనలకు రోజుకో మంత్రి రోజుకో ప్రకటన కేసిఆర్ ను ఇమిటేట్ చేస్తున్నారన్నారు. మూసీ ప్రక్షాళన చెయ్యాలి... కానీ పేరుకే మూసీ టార్గెట్ లక్ష యాభై వేల కోట్లు గత ప్రభుత్వం లక్ష కోట్ల స్కాం చేసింది అని వాళ్ళకంటే మేము తక్కువ తిన్నాం అని లక్షా యాభై వేల కోట్ల చేయకుంటే బాగుండదు అని గ్రాండ్ మూసిని ముందు పెట్టి పెద్ద స్కెచ్ వేసి హైడ్రా అనే పేరు పెట్టి నాటకం చేస్తున్నారని అన్నారు. బీజేపి నాయకులూ, కార్యకర్తలు ,ప్రజలు తిరుగుబాటు చేయడంతో వారి కుట్రను విఫలం అయిందన్నారు.

మూసీ ప్రక్షాలనా చెయ్యాలి అంటే ముందూ పరిశ్రమల వ్యర్థాలు,డ్రైనేజీలు కలుషితం చేస్తున్నాయి ,ETP కి బదులు STP ఏర్పాటు చేయాలన్నారు. DPR చెయ్యాలి....కేంద్ర నివేదిక ప్రభుత్వానికి ఇవ్వాలని చెప్పారు. సాక్షాత్తు లక్ష్మీ నరసిహస్వామి మీద ఒట్టు పెట్టి చెప్పాడు ఎమైన డెవెలప్మెంటల్ జరిగిందా చెప్పాలని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. నల్గొండ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నాయకులు అందరూ డమ్మీలుగా ఉన్నారన్నారు. గతంలో కల్వకుంట్ల కుటుంబ పాలన , ఇప్పుడూ ఎనుముల కుటుంబ పాలన సేమ్ టు సేమ్ నడుస్తుందని బూర నర్సయ్య గౌడ్ దుయ్యబట్టారు.

ఇక్కడ ఇంత పెద్ద మంత్రులు నాయకులు ఉన్నారు , కానీ ఇక్కడ వంద ఎకరాల్లో పోచంపల్లిలో స్కిల్ యూనివర్సిటీ ఉన్నది,దాన్ని డెవెలప్మెంట్ చేయకుండా ముఖ్యమంత్రికి ఆయనకి ల్యాండ్స్ పక్కకో వారి సొంత నియోజకవర్గానికి తీసుకునిపోయాడన్నారు. రైతు బంధు పరిస్థితి ఎలా ఉంది అంటే కొండా నాలుక కి మందేస్తే ఉన్ననాలుక ఊడింది అన్నట్లు ఉన్నదన్నారు. రైతు బంధు దసరా కు అన్నారు...ఇప్పుడూ సంక్రాంతి అంటున్నారు రోజుకో మంత్రి రోజుకో ప్రకటన చేస్తు ఈ నాలుగు సంవత్సరాలు కాలం గడపడానికే చూస్తున్నారన్నారు. భువనగిరి జిల్లా పరిధిలో అన్ని మున్సిపాల్టీల్లో చూడండి అక్కడ కొన్నీ రోడ్లు మరియు అభివృద్ధి జరిగాయి అంటే కేంద్ర ప్రభుత్వ నిధులు HMD నిధుల ద్వారా అర్బన్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవెలప్మెంట్ ద్వారా వచ్చిన నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వ చిల్లి గవ్వ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇక స్థానిక ఎన్నికలు పెట్టే యోచన లేదు... స్థానిక ఎన్నికల్లో 42% బీసీ రిజ్వేషన్ల గెలిచిన 6 నెలల్లో ఇస్తాం అన్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచినా 6 నెలల్లో బీసీలకు మొదటి అసెంబ్లీ సెషన్ లో 20 వేలకోట్లు అన్నారన్నారు. 20 రూపాయలు లేవు... మహాత్మా జ్యోతరావుఫూలే బీసీ సబ్ ప్లాన్ అని అన్నారు దానికి ఎగనామం పెట్టారన్నారు.

**నీరా పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం**

భువనగిరి జిల్లాలో నీరా ఉత్పత్తి కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందన్నారు. తాటి, ఈత ఉత్పత్తిలో గౌడన్నలకు ఉపాధి లభించే నీరా కేంద్రానికి నిధులు కేటాయించడం లేదు.మరియు కార్పొరేషన్లు ఉన్న ఎలాంటి నిర్వహణ కోసం కమిటీలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుంది. RRR గురించి వర్ణనాతీతం... అసలు RRR ఉద్దేశ్యం ఎంటి..!?? RRR అంటే ORR కి సమాంతరంగా కనీసం 30,40 KM దూరంలో మల్ల అర్బనైజషన్ కి పెట్టాలి... అని యోచనతోని. గతంతో నేను ఎంపి గా ఉన్నప్పుడు చేసినటువంటి ఎలైన్మెంట్ బస్వాపూరుచెరువు దాటి యాదాద్రి టేంపల్ దాటి ఆరౌండ్ చిట్యాల దాటి ఆమానగల్ ఆ ప్రాంతంకి ఉండే. దాని భువనగిరి పట్టణంకి చౌటుప్పల్ పట్టణంకి తూక్కుగూడ పట్టణంకి వాటికి దూరంగా ఉండే విధంగా రూరల్ ఏరియా డెవలప్మెంట్ అవ్వడానికి అవకాశం ఉండేవిధంగా చేసిన ఎలైనమెంట్ నీ గతంలో ఉండే BRS నాయకులు కక్కుర్తి పడి వారి యొక్క భూములు విలువలు పెరగడిని ఇక్కడ రాయగిరి,అటు చౌటుప్పల్ కి తీసుకువచ్చిన మొత్తం RRR లక్ష్యాన్ని విచ్ఛిన్నం చేసిన ఘనత BRS నాయకులదే. ఇప్పుడూన్నటు వంటి R&B మంత్రి అప్పుడు పెద్ద పెద్దా డైలాగులు కొట్టేది ఇప్పుడు భువనగిరి నుండి చిట్యాల వరకు 4లైన్ చెయ్యడం లేదు ఎందుకో......అంత ఉత్తముచ్చటలు చెప్పడం తప్పితే ఈ భువనగిరి పార్లమెంట్ కానీ రాష్ట్రనికి కానీ చేసింది ఏమీలేదు ఎలాంటి ఉపయోగం లేదు... భువనగిరి ఆలేరు చుట్టుపక్కల ప్రాంతంలో ఏమి ఉపాధి అవకాశాలు లేకున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని బతికేవాళ్ళు జేబులు గళ గళా గళలాడుతుండే... ఈ ఐరెన్ లెగ్(కాంగ్రెస్ )ప్రభుత్వం వచ్చిన కాడినుండి రియల్ ఎస్టేట్ కుప్పకూలింది..బీజేపీ పార్టీ నుండి డిమాండ్ చేస్తూన్న చెప్పినా హామీలు అమలు చేస్తారా...దిగిపోతారా...???

యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పుడు అవినీతి కాంగ్రెస్ శనిపోతుంది బీజేపీ నరేంద్రమోడీ నాయకత్వం లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఎప్పుడు వస్తుందని తెలంగాణ ప్రజలు 8 కోట్ల కళ్ళతో ఎదురుచూ స్తున్నారన్నారు. ఈ ప్రాంతం భువనగిరి పార్లమెంట్ అభృద్ధికి కోసం తెలంగాణ రాష్ట్ర అభృద్ధికి కోసం అహర్నిశలు ప్రతిపక్షంలో ఉన్నాకూడా షాయశక్తులా కృషీ చేస్తాం అని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ బాధితులకు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మద్దతు

చౌటుప్పల్, రోమింగ్ న్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రిపుల్ ఆర్ బాధితులకు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బోర నర్సయ్య గౌడ్ మద్దతు ప్రకటించారు మంగళవారం రాత్రి చౌటుప్పల్ లో ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి ఆయన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి మద్దతు ప్రకటించారు. సందర్భంగా మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మంచి చేయకుండా పర్వాలేదు కానీ, చెడు చేయకూడదనే విషయాన్ని విస్మరించరాదని హితవు పలికారు. త్రిపుల్ ఆర్ లో 100% నిధులు సమకూర్చేది కేంద్ర ప్రభుత్వం. కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ వారి భూములు కాపాడాలని దురేద్దేశంతో పేదల జోలికి వెళ్తే ఇలానే అవుతుందన్నారు.త్రిపుల్ ఆర్ 48 కిలోమీటర్ల వెలుపల ఏర్పాటు చేయాలన్నారు. పంచభూతాలు ( ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, సీఎం ,ప్రభుత్వం ) అన్ని ఉన్నా ఏం చేయలేని దుస్థితి లో ఉన్నారన్నారు. జిల్లా మంత్రి బాధితులు వెళ్తే కనీసం డోర్ దగ్గరికి కూడా రానివ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ నుండి త్రిపుల్ ఆర్ బాధితులకు అండగా ఉంటామన్నారు.లి త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడానికి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. జిల్లా లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ రైతులకు సహకరించాలి.లేకుంటే మాజీ లైతారని హెచ్చరించారు. దీవిస్, శ్రీని కంపెనీలు వారి పరపతి ఉపయోగించి అలైన్మెంట్ మార్చుకొని రైతుల పొట్టకొట్టాయన్నారు. ప్రస్తుత బహిరంగ మార్కెట్ చెల్లించాలి, లేని పక్షంలో భూమి కి భూమి ఇవ్వాలని డాక్టర్ బూర నర్సయ్య డిమాండ్ చేశారు. ఎకరానికి టీడీఆర్ 1500 గజాలు ఇవ్వాలన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. భూ నిర్వాసితుల వెల్ఫేర్ కమిషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాయకులు డమ్మీలు ఐయ్యారు. ఇంతకుముందు కేసీఆర్ ను చూసి, ఇప్పుడు రేవంత్ ను చూసి భయపడుతున్నారన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గారడి

**ఆరు అబద్ధాలు, 66 మోసాలు: బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్**





ఆలేరు, రోమింగ్ న్యూస్: భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కేంద్ర ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆలేరులో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా లిరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారంటీలు 66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వకుండా రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద 2500 కళ్యాణ లక్ష్మి తులం బంగారం, ఇవ్వకుండా సంవత్సర కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక అర్హత లేదని వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోషల్వెల్ఫేర్. మంత్రి గా ఉంది 48 మంది విద్యార్థులు అస్వస్తతకు గురై .కొందరు ఆత్మ హత్యలు చేసుకుంటే కాపాడలేని దుస్తితి. ఆలేరు పట్టణం లో 30 పడకల ఆస్పత్రి ని వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తామన్నారు, అలేరును రెవెన్యూ డివిజన్ గా చేస్తామన్నారు. రైల్వే అన్డర్ ర్పాస్ హామిని వంద రోజుల్లో చేస్తామన్నారని రచ్చ శ్రీనివాస్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు ఉపాధ్యక్షులు పత్తి రాజు అయిలి సందీప్ జిల్లా నాయకులు బడుగు జహంగీర్,సముద్రాల శ్రీనివాస్, మర్రెడ్డి నరసింహారెడ్డి, పసునూరి వీరేశం పట్టణ కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్,ద్వారపు రమణ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు %బాజ% మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్కరాజు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భోగ శివ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎగ్గిడి సంపత్ బీజేవైఎం నాయకులు కంతుల శంకర్, మైదం భాస్కర్,పాశికంటి సంపత్,సాయిబాబా సోషల్ మీడియా కన్వీనర్ కటకం వెంకటేష్ సీనియర్ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ పత్తి రాములు మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మెదక్ జిల్లాను ఎయిడ్స్ రహిత సమాజంగా ఏర్పాటు చేద్దాం :: జితేందర్




మెదక్, రోమింగ్ న్యూస్: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే డిస్టిక్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రివెన్షన్ యూనిట్ మరియు స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ ( స్కోప్ )స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జితేందర్ , జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నవీన్ , స్కోప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉప్పలయ్య,డాప్కో రమేష్ పాల్గొన్నారు . ఈరోజు నిర్వహించబడినటువంటి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ డిఎంహెచ్వో మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జితేందర్ అండ్ నవీన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఎయిడ్సున్నది అంటువ్యాధి కాదు. అంటించుకునే వ్యాధి కాదు. కాబట్టి మనందరం ప్రతి ఒక్కరము ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండి మన కుటుంబంలో గానీ మన గ్రామంలో గాని వ్యాధి బారిన పడకుండా ఉండేటట్టు మనం అవగాహన కల్పించాలని కోరారు . ప్రభుత్వ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ స్టాఫ్ అండ్ హెచ్ఆర్జెస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా జూనియర్ కాలేజీ చేరుకోవడం జరిగింది. ర్యాలీ అనంతరము ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల విద్యార్థులు మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ హెచ్ఆర్జీలు స్టాఫ్ అందరికీ హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. హెచ్ఐవి అన్నది ఎలా వస్తుంది ఎలా రాదు అనే విషయాల గురించి వక్తలు తెలియజేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఎయిడ్స్ అన్నది నాలుగు రకాలుగా వస్తుంది. నెంబర్ వన్ కలుషితమైన రక్తాన్ని ఎక్కించడం వలన, సురక్షితం కానీ సెక్స్ వలన, తల్లి నుండి బిడ్డకు, సూదులు సిరంజిల వలన వస్తుందని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కోప్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రెగ్యులర్ మెడికల్ చెకప్, ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు, సుఖ వ్యాధి పరీక్షలు చేయడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఐసిటిసి కౌన్సిలర్లు ల్యాబ్ టెక్నీషియన్స్, డాప్కో సిబ్బంది పాల్గొన్నారు .ఎల్ఈడి ప్రొజెక్టరుతో మన జిల్లాలో డీపీఎం ప్రవీణ్ దానియల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న టువంటి అవగాహన కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో డాక్కో ఆధ్వర్యంలో ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా ప్రతి గ్రామాన్ని టచ్ చేసుకుంటూ అవగాహన కార్యక్రమాలతో పాటు ఐ ఈ సి మెటీరియల్ కూడా ఇవ్వడం జరుగు తున్నది. ఈ ఐఈసి మెటీరియల్ ఇవ్వడంలో స్వచ్ఛంద సంస్థ స్కోప్ టి ఐ,ఎల్డబ్ల్యూఎస్ స్టాఫ్ పాల్గొని విజయవంతం చేస్తున్నారు. ప్రస్తుతము సంగారెడ్డి మెదక్ అండ్ సిద్దిపేట జిల్లాలలో రూట్ మ్యాప్ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా మన తెలంగాణలో ఎయిడ్స్ అన్నది తగ్గుముఖము పడుతున్నది. ఇప్పుడు అన్ని ప్రభుత్వ దావక ఖానాలలో కూడా హెచ్ఐవి పరీక్షలు అన్నది ఉచితంగా పరీక్షలు చేయడం జరుగుచున్నది. హెచ్ఐవి రాకుంట ఉండడానికి స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కూడా కండోమ్ డిస్ట్రిబ్యూషన్ చేసి అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. కండోమ్ తో పాటు ఐఇసి మెటీరియల్ అది ఎలా వస్తది ఎలా రాదు అని గ్రామ గ్రామాన ఇవ్వడం జరుగుచున్నది. హెచ్ఐవి పరీక్షలు కూడా మన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతున్నది. మన మెదక్ జిల్లాలో ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే మన బాధ్యతగా డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రివెన్షన్ యూనిట్, స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. అయినా కొంతమంది ఎయిడ్స్ అంటే అది ఒక అంటూ వ్యాధి అనే భ్రమలో ఉన్నారు అది అంటువ్యాధి కాదు. అంటించుకునే వ్యాధి కాబట్టి మన అందరం తక్షణము ఎయిడ్స్ అండ్ హెచ్ఐవి గురించి తెలుసుకొని పదిమందికి తెలియజేసి మన మెదక్ జిల్లాలో తెలంగాణ వ్యాప్తంగా ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించడం అయింది. హెల్త్ డిపార్ట్మెంట్ నుండి సూపర్డెంట్ శివ దయాల్, పార్థసారథి, స్కోప్ టి ఐ టు మెదక్ ప్రాజెక్టు మేనేజర్ అనిల్, డాప్కో నుండి ఐ సి టి సి కౌన్సిలర్లు ల్యాబ్ టెక్నీషియన్స్ స్కోప్ టి ఐ నుండి జీవిఎమ్ ఎల్లమ్మ అవుట్రీచ్ వర్కర్స్ పుష్పలత, సింధు,సులోచన కృష్ణవేణి, అనురా ధ, మంజుల, స్వప్న,రోజా యాదమ్మ, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ రాజేశ్వర్ ఐ సి టి సి కౌన్సిలర్ గోపి, ధనశ్రీ,రవి ,ఎల్డ ప్లస్ డిఆర్పి రాజకుమార్ పాల్గొన్నారు.


ప్రతి అక్షరం ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
4 డిసెంబర్
2024





# పంచాయతీరాజ్ చట్టసవరణపై కసరత్తు

- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం
- త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా




**హైదరాబాద్, డిసెంబర్ 3 :** త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలున్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్దతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గ ట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణ యం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీరాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), పస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.



# రేపు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, డిసెంబర్ 3 :** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్దిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

# నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది

## గడీల పాలనతో రాష్ట్రం విసిగిపోయింది

## కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, డిసెంబర్ 3 :** రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది అయ్యింది. ప్రజా పాలన ఏర్పాటుకు సంపూర్ణంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ. అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది. సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మిగతా మంత్రుల సమిష్టి నిర్ణయాలతో తొలి ఏడాది అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో వెలిగిపోతోందన్నారు. ప్రస్తుతం రైజింగ్ తెలంగాణగా ఉందన్న విషయం ప్రజలకు అందరికి తెలుసన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు టీపీసీసీ. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సదుపాయం, ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ కోసం 21 వేల కోట్ల రూపాయల కేటాయించిందన్నారు. దీని ద్వారా 23 లక్షల మందికి లబ్ది జరిగిందన్ని విషయాన్ని వక్కానించారు మహేష్‌కుమార్. ధాన్యం 500 రూపాయల బోనస్‌తో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఒక్క ఏడాదిలో సుమారు 54 వేల 500 ఉద్యోగాలు ఇచ్చి యువతను అదుకుందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ నివారణకు కృషి జరుగుతోందని వివరించారు.ఇక మూసీ నది పునర్జీవనం ఒక అద్భుతమైన పథకంగా వర్ణించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఓ వైపు పథకాలు.. మరోవైపు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఏడాదిలో అన్ని రకాలుగా సహకరించిన ప్రజలకు తన వంతు ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్.

# నేను ఆరోగ్యంగానే ఉన్నా : షిండే



**ముంబై, డిసెంబర్ 3:** తాను ఆరోగ్యంగానే ఉన్నానని, కేవలం వైద్య పరీక్షల కోసమే ఆస్పత్రికి వెళ్లానని మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్ నాథ్ షిండే వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులవుతున్నా కొత్త సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతున్న వేళ ఆయన ఆస్పత్రిలో చేరడం పలు అనుమానాలకు తావిచ్చింది. సీఎం పదవిని బీజేపీకి వదులుకోవడం ఇష్టం లేకనే షిండే డ్రామాలు ఆడుతున్నారని ప్రచారం జరిగింది. కాగా మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతోంది. సీఎంగా ఫడ్నవీస్ పేరును బీజేపీ ఖాయం చేసిందని వార్తలు వినిపిస్తున్నా.. ఈ వార్తలపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడ లేదు. అయితే కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, సీఎం పదవిపై బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని ఇటీవల ఏక్‌నాథ్ షిండే ప్రకటించడంతో ఫడ్నవీస్‌కు సీఎం పదవి పక్కా అనేది తేలిపోయింది. దీనిపై బుధవారం అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుధవారం మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై సీఎంను ఎన్నుకోనుంది. ఈ సమావేశానికి గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బీజేపీ కేంద్ర పరిశీలకులుగా హాజరుకానున్నారు.

# భారత్,చైనా సంబంధాలు బలోపేతం

## సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు

## లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 3 :** గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్‌- చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం



స్పష్టంగా పేర్కొందన్నారు. వీటికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉందన్న ఆయన.. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు చైనాను కట్టడి చేశాయని చెప్పారు. అయితే, నిరంతర దౌత్య చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని లోక్‌సభలో వివరించారు. 'ఏప్రిల్‌-మే 2020లో తూర్పు లద్దాఖ్‌లోని అనేక ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం తీవ్ర ఘర్షణకు దారితీసింది. గల్వాన్ లోయలో ఘర్షణల అనంతరం సరిహద్దు గస్తీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు వేగంగా, సమ-ర్థవంతంగా స్పందించి చైనాను కట్టడి చేశాయి. ఇలా తమ సామర్థ్యాలతో ఓ వైపు దీటుగా ప్రతిస్పందిస్తూనే, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం పొరుగు దేశంతో దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నాలు చేశాం' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# ఆదిలాబాద్‌లో వెంటాడుతున్న పులి భయం

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 :** ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తుందని కొంతమంది పాత వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో గ్రామీణ ప్రజలు సోమవారం భయాందోళనకు గురయ్యారు. పత్తి తీసేందుకు వెళ్లిన మహిళలు భయంతో ఇంటిబాట పట్టారు. కొంతమంది పులి సంచారం నిజమా? అబద్ధమా అని ఆయా గ్రామాల వారికి ఫోన్‌లు చేసి తమ సందేహాన్ని నివృత్తి చేసుకున్నారు. దీంతో పాటు మండలంలోని యాపల్‌గూడ పంచాయతీ పరిధిలోని రాములగూడలో ఓ మహిళ పులి అడుగు జాడలను చూసినట్లు చెప్పడంతో స్థానికంగా కలకలం రేపింది. సమాచారమందుకున్న అటవీ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అడుగులను పరిశీలించారు. ఆ తర్వాత తంతోలి, అంకోలి, కొత్తూరు, చింతగూడ గ్రామాల్లో బెబ్బులి సంచరిస్తుందంటూ కొంతమంది సామాజిక మాధ్యమం వేదికగా వదంతులను సృష్టించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయం భయంగా బిక్కుబిక్కుమంటూ పొలాల నుంచి ఇంటికి చేరుకున్నారు. వాంకిడి మండల కేంద్రానికి సమీపంలోని పత్తి చేనులో పులి కనిపించింది అనే వార్త కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇటన్‌కర్ తుకారాం అనే వ్యక్తికి పత్తి చేనులో సోమవారం ఉదయం 7గంటల సమయంలో బెబ్బులి కనిపించింది. పాలేరు మారుతి పురుగుమందు పిచికారీ చేస్తుండగా కనిపించడంతో అతడు వెంటనే గ్రామానికి వచ్చి గ్రామస్థులు, అటవీ అధికారులకు ఈ సమాచారం తెలియజేశారు. అనంతరం ఆ స్థలాన్ని సందర్శించి పరిశీలించగా పాదముద్రలు స్పష్టంగా కనిపించక పోవడంతో పులి కాకపోయి ఉండవచ్చని ఫారెస్ట్? ఉపరేంజి అధికారిణి ఝాన్సీలక్ష్మి, బీట్ అధికారి శ్రీనివాస్‌లు వెల్లడించారు. ఇదిలా ఉండగా తాను చూసింది పులేనని మారుతి స్పష్టం చేస్తుండటం వల్ల వాంకిడితో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి.


ఈ క్రమంలోనే పత్తిని ఏరేందుకు వెళ్లిన వారు ఇంటి బాటపట్టారు. ఆదివారం ఉదయం ఇదే ప్రాంతానికి సమీపంలోని కాలువలో దుప్పి ప్రమాదవశాత్తు పడిపోగా అధికారులు దానిని బయటకు తీసి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దుప్పిని వేటాడుతూ వచ్చిన బెబ్బులి అది కాలువలో పడిపోవడంతో సమీప చేనులో ఉండవచ్చని స్థానికులతో పాటు ఫారెస్ట్? శాఖ సిబ్బంది భావిస్తున్నారు. పాదముద్రలు చూపిస్తామని స్థానికులు చెప్పినప్పటికీ అధికారులుపట్టించుకోలేదని ఆరోపించారు. కాగా మండల కేంద్రంలో పంచాయతీ అధికారులు పులి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు.

## తాజ్ మహల్‌కు

# బాంబు బెదిరింపు

## ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్

## అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3 :** గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
4 డిసెంబర్
2024




# గుట్ట నరసింహునికి హుండీలతో దండిగా ఆదాయం





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఖజానాకు 76రోజుల్లో రూ.5.35కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. సెప్టెంబరు 18 నుంచి ఈ నెల 2వ తేదీవరకు లక్ష్మీనృసింహుడిని దర్శించుకున్న భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. రూ. 5,35,41,432ల నగదు, 215 గ్రాముల మిశ్రమ బంగారం, 7.700 కిలోల వెండి, 1,272 అమెరికా డాలర్లు, 205 ఆస్ట్రేలియా డాలర్లు, 135 ఇంగ్లాండ్ ఫౌండ్లు, 95 యూఏఈ దిర్హమ్స్, 5 నేపాల్ రూపీస్, 165 కెనడా డాలర్లు, 22 సౌదీ అరేబియా రియల్, 34 సింగపూర్ డాలర్లు, 18 కతర్ రియల్, 300 ఒమన్ బైస, 87 మలేసియా రింగ్గిట్లు, 1 కువైట్ దినర్, 10 న్యూజిలాండ్ డాలర్ల విదేశీ కరెన్సీ కూడా కానుకల రూపంలో సమకూరిందని ఈవో భాస్కరరావు తెలిపారు. కొండకింద సత్యదేవుని వ్రతమండపంలో ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి పర్యవేక్షణలో కానుకల లెక్కింపు నిర్వహించారు.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీ ఆదాయం

రూ:- 5,35,41,432/-

(ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల నలబై ఒక వేయిల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే లి

మిశ్రమవెండి:- 007-700-000 ( ఏడు కిలోలు ఏడు వందల గ్రాములు మాత్రమే)

**విదేశీ రూపాయలు :**

అమెరికా - 1272 డాలర్లు
ఆస్ట్రేలియా 205 డాలర్లు
ఇంగ్లాండ్ - 135పౌండ్స్
యూఏఈ - 95 దిరమ్స్
నేపాల్ - 5 రుపిస్
సౌదీ అరేబియన్ - 22 రియల్
సింగపూర్ - 34 డాలర్స్
కతర్ - 18 రియల్
ఒమన్ - 300 బైస
కెనడా - 165 డాలర్స్
మలేసియా - 87 రింగ్గిట్స్
కువైట్ 1 దినర్
న్యూజీలాండ్ 10 డాలర్స్
ఆదాయంగా వచ్చాయి.
శ్రీస్వామి వారి ఆదాయము
రూ:- 15,66,688 /-
శ్రీ స్వామి వారికి 800మంది భక్తులు తలనీలాలు సమర్పించారు
కళ్యాణ కట్ట 40,000/-

ప్రధాన బుకింగ్ 76,976/-
కైంకర్యములు nill/-
సుప్రభాతం 4,800/-
బ్రేక్ దర్శనం 1,09,200/-
వ్రతాలు 68,000/-
వాహన పూజలు 5,100/-
VIP దర్శనం 1,13,100/-
ప్రచారశాఖ 29,300 /-
పాతగుట్ట 18,110/-
కొండపైకి వాహన ప్రవేశం2,00,000/-
యాదఋషి నిలయం 62,608/-
సువర్ణ పుష్పార్చన 47,800/-
శివాలయం 6,200/-
శాశ్వత పూజలు 17,500/-
పుష్కరిణి 700/-
ప్రసాదవిక్రయం 6,85,890/-
లాకర్స్ 320/-
అన్నదానం 15,888/-
విమాన గోపురం 12,100 /-
లీజెస్ 53,096/-

# తెలంగాణ పోరాటంలో శ్రీకాంత్‌చారి సేవలు ఎనలేనివి : హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 3:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. జోహార్ శ్రీకాంతాచారి అంటూ ట్వీట్ చేశారు. కెసిఆర్ గారి అరెస్టును, ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళి. 2009, నవంబర్ 29న ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్ష స్థలికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణ అంతటా ఆందోళనలు, ఉద్యమాలు, నినాదాలతో రాష్ట్రం అట్టుడికిపోయింది. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అణచివేతలు ప్రారంభించింది. ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు, అరెస్టులు చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతా చారి.. కేసీఆర్ అరెస్టు నిరసనగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అగ్నికి ఆహుతి అవుతూనే జై తెలంగాణ అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినాదాలు చేశారు. 80 శాతానికిపైగా కాలిపోయిన ఆయనను పోలీసులు, ఉద్యమకారులు సమీపంలోని దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోదకు తీసుకెళ్లారు. రెండు రోజుల తర్వాత ఉస్మానియా దవాఖాను తరలించారు. అక్కడి నుంచి అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 3న శ్రీకాంతా చారి అమరుడయ్యారు.

# శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్ 3:** శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# శ్రీశైలంలో విఐపీల దర్శనాలు రద్దు

**నంద్యాల, నవంబర్ 3 :** శ్రీశైలం దేవస్థానం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సెలవులు, భక్తులు రద్దీగా ఉండే శని, ఆది, సోమవారాలలో, వైదిక కమిటీ నిర్ధారించిన రోజుల్లో వీఐపీ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా రోజుల్లో భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని ఈవో వెల్లడించారు. శని, ఆది, సోమవారాలు, రద్దీ రోజుల్లో ఉదయాస్తమాన, ప్రదోషకాల, ప్రాతకాల, గర్భాలయ, సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనాలు నిలుపుదల చేస్తూ ఆలయ ఈవో ఆదేశాలు జారీ చేశారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైదిక కమిటీ నిర్ధారించిన రోజుల్లో స్పర్శదర్శనం, అభిషేకాల రద్దు వివరాలను క్యాలెండర్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.


# తిరుపతిలో విరిగిపడ్డ కొండచరియలు

**తిరుపతి, నవంబర్ 3 :** తిరుమలలో కొండ చర్యలు విరిగిపడ్డాయి. మట్టి, బండరాళ్లు రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. రెండో ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు దగ్గర ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అటు వైపు వెళ్లే ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే సమాచారం అందుకున్న టీటీడీ, ఫారెస్ట్ సిబ్బంది వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాపై ఫెంగల్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఫెంగల్ దెబ్బతో జనజీవనం అతలాకుతలం అవుతోంది. భారీ వర్షాలకు పలు రోడ్డు దెబ్బతిన్నాయి. ఇప్పటికే చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరి, టమాటా, అరటి, కూరగాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దాదాపు 1500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.దాదాపు 1500 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కల్లాల్లో వరి పంట తడిసి మొలకెత్తుతోన్న పరిస్థితి ఏర్పడింది. నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# 80శాతానికి పైగా జనరల్ కేటగిరీ ప్రొఫెసర్లే




**న్యూఢిల్లీ, డిసెంబర్3 :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ల అధ్యాపకులలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్‌టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ - సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80-90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంల తోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడు-స్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్‌టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్‌లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించినట్లైతే ఒక్క ఎస్‌టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి. ఐటి ముంబయి, ఐఐటి ఖరగ్‌పూర్‌లలో 700కి పైగా అధ్యాపక పోస్టుల్లో 90 శాతం పదవుల్లో జనరల్ కేటగిరిగికి చెందిన వ్యక్తులే ఉన్నారు. మండీ, గాంధీనగర్, కాన్పూర్, గౌహతి, ఢిల్లీ ఐఐటిల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 80-90 శాతం మేర జనరల్ కేటగిరీ వారే అధ్యాపకులుగా ఇక్కడ ఉన్నారు. మొత్తంగా 13 ఐఐఎంల్లో 82.8 శాతం మంది అధ్యాపకులు జనరల్ కేటగిరీ వారు వుండగా, కేవలం 5 శాతం ఎస్‌సి, ఒక శాతం ఎస్‌టి, 9.6 శాతం మంది ఓబిసి, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలు (ఇబిసి), వికలాంగుల కోటాలకు చెందినవారు అధ్యాపకులుగా ఉన్నారు. 1 ఐఐటిలో 80 శాతం జనరల్ కేటగిరీ, 6 శాతం ఎస్‌సి, 1.6 శాతం ఎస్‌టి, 11.2 శాతం ఓబిసి, ఇబిసి, వికాలాంగుల కోటాలకు చెందిన అధ్యాపకులు ఉన్నారు. మొత్తంగా ఐఐటిల్లో గానీ, ఐఐఎంల్లో గానీ ఇంచుమించుగా ఇదే గణాంకాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఐఐటి, ఐఐఎంలన్నింటిలో ఇదే పరిస్థితి నెలకొందని కూడా చెప్పలేమని ఆర్‌టిఐ పేర్కొంది. పాట్నా ఐఐటి అధ్యాపకుల్లో 38 శాతం ఓబిసి, ఎస్సీలు 22 శాతం, ఎస్‌టిలు 13 శాతం, జనరల్ కేటగిరీ 12 శాతం మందే ఉన్నారు. భిలారు, ఇండోర్ ఐఐటిల్లో 50 శాతం మంది జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. జమ్మూలో 51 శాతం జనరల్ కేటగిరీ, 19 శాతం ఎస్‌సి, 5 శాతం ఎస్‌టి, 23 శాతం ఓబిసి, 2 శాతం ఇతర కేటగిరీలకు చెందిన వారు అధ్యాపకులుగా ఉన్నారు. ఏడు ఐఐఎంల్లో 256 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆర్‌టిఐ డేటా తెలిపింది. ఈ పోస్టుల్లో ఓబిసి కేటగిరీకి చెందినవి 88, 54 ఎస్‌సి, 30 ఎస్‌టి కేటగిరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ఐఐటిల్లో 1,557 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 451 ఓబిసి, 234 ఎస్‌సి,, 129 ఎస్‌టి పోస్టులు ఉన్నాయని ఆర్‌టిఐ తెలిపింది.



# సమావేశాల తీరుపై హెచ్చరించిన స్పీకర్

**హైదరాబాద్, నవంబర్ 3 :** పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకుండానే ఉభయ సభలు వాయిదాలు పడుతూ వస్తున్నాయి. అయితే, మంగళవారం మాత్రం సభా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్నప్పటికీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక హెచ్చరికలు చేశారు. వాయిదాల కారణంగా సభా కార్యకలాపాలకు మరింత అంతరాయం కలిగితే.. వారాంతాల్లోనూ సభను సమావేశపర్చాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లోనూ ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో లోక్‌సభలో, రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షాలు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. డిసెంబర్ 13, 14 తేదీల్లో దిగువ సభలో, డిసెంబర్ 16, 17 తేదీల్లో ఎగువ సభలో రాజ్యాంగంపై చర్చ ఉంటుంది.

# ఢిల్లీలోని ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## తీవ్ర ఆందోళన చెందిన స్థానికులు

**న్యూఢిల్లీ, నవంబర్ 3 :** దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర్పుతున్నామని, మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
4 డిసెంబర్
2024



# విధ్వంసం సృష్టించిన శివమ్ దూబె



గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబె విధ్వంసం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన దూబె సిక్సర్లతో హోరెత్తించాడు. మంగళవారం సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 36 బంతుల్లో అజేయంగా 71 పరుగులు సాధించాడు. ఏకంగా ఏడు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదాడు. ఈ ఆల్‌రౌండర్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 12 కోట్లు వెచ్చించి రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. శివమ్ దూబెతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా అర్ధశతకంతో చెలరేగాడు. 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు, నాలుగు బౌండరీలు బాదాడు. వీరిద్దరు విరుచుకుపడటంతో పాటు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో సర్వీసెస్‌పై ముంబై 39 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 192 పరుగులు చేసింది. అయితే ముంబై శుభారంభం దక్కలేదు. 60 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. పృథ్వీ షా మూడు బంతులు ఎదుర్కొని డకౌటయ్యాడు. అజింక్య రహానె (22బీ 18 బంతుల్లో, 3 ఫోర్లు), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (20, 14 బంతుల్లో, 4 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఈ స్థితిలో బాదే బాధ్యతలు అందుకున్న సూర్య-దూబె ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. 66 బంతుల్లో నాలుగో వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం ఛేదనకు దిగిన సర్వీసెస్ 19.3 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మోహిత్ (54, 40 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో ఒంటరి పోరాటం చేశాడు. నలుగురు బ్యాటర్లు ఖాతా తెరవలేకపోయారు. కాగా, గత మ్యాచ్‌లో ధారళంగా పరుగులు సమర్పించుకున్న శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తాచాటాడు. షామ్స్ ములాని మూడు వికెట్లు తీశాడు. ముంబై జట్టుకు శ్రేయస్ అయ్యర్ సారథి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.



# బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!

పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదు-ర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.



# అడిలైడ్ చేరుకున్న టీమ్ఇండియా

ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో వార్మప్ మ్యాచ్‌లో విజయం సాధించిన టీమ్ఇండియా జట్టు కాన్‌బెరా నుంచి అడిలైడ్‌కు చేరుకుంది. ఈక్రమంలో భారత ఆటగాళ్లు సర్ఫరాజ్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్ ఎయిర్‌పోర్ట్‌లో షాపింగ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోను బీసీసీఐ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తదితర ఆటగాళ్లు ఎయిర్‌పోర్ట్ ప్రవేశం ద్వారం నుంచి బయటికి రాగా.. యశస్వి జైస్వాల్ మాత్రం చూసుకోకుండా 'నో ఎంట్రీ' అని రాసి ఉన్న ఎరియాలోకి వెళ్లాడు. జైస్వాల్ అక్కడున్న గ్లాస్ డోర్ వెనక లాక్ అయిపోయి అందులోనే ఇరుక్కుపోయాడు. దీంతో భారత ఆటగాళు నవ్వుకున్నారు. కాసేపటికే యశస్వి బయటివచ్చాడు. ఎయిర్‌పోర్ట్‌లోనే కొంతమంది ప్లేయర్లు టోపీల షాపింగ్ చేస్తూ సరదాగా గడిపారు. సర్ఫరాజ్, వాషింగ్టన్ సుందర్ కొన్నిరకాల టోపీలను ధరించారు. సుందర్ బ్లాక్ కలర్ టోపీని పెట్టుకొని ఎలా ఉన్నాను? అని సర్ఫరాజ్‌ని అడగ్గా.. బాలీవుడ్ సినిమా మిస్టర్ ఇండియాలోని విలన్ 'మొగాంబో'లా ఉన్నావని (నవ్వుతూ) సర్ఫరాజ్ పేర్కొన్నాడు. చివరకు అశ్విన్ సూచన మేరకు సుందర్ గోధుమరంగు ఉన్న టోపీని కొనుగోలు చేశాడు. డిసెంబరు 6 నుంచి అడిలైడ్ వేదికగా ఆసీస్, భారత్ మధ్య డే/నైట్ (పింక్ బాల్ టెస్టు) ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. మరోవైపు.. వ్యక్తిగత కారణాలతో భారత్‌కు వచ్చిన కోచ్ గౌతమ్ గంభీర్.. అడిలైడ్ చేరుకొని భారత జట్టుతో కలిశాడు.

## గాయపడ్డ ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్




అడిలైడ్‌లో జరగనున్న డే-నైట్ టెస్టుకు ముందు ఆస్ట్రేలియాకు ఓ బ్యాడ్ న్యూస్ వచ్చింది. దీంతో కీలకమైన పింక్ బాల్ టెస్ట్‌లో ఇబ్బంది పడేలా కనిపిస్తోంది. ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్ గాయపడ్డాడు. ప్రాక్టీస్ సమయంలో గాయపడడంతో స్మిత్ మైదానాన్ని విడిచిపెట్టాల్సి వచ్చింది. అడిలైడ్ టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభమవుతుంది. ఇటువంటి పరిస్థితిలో, అంతకు ముందు స్మిత్ గాయపడటం ఆస్ట్రేలియా దృక్కోణం నుంచి శుభవార్త కాదని తెలుస్తోంది. స్టీవ్ స్మిత్ ఆస్ట్రేలియా బ్యాటింగ్‌కు కీలకంగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్మిత్ వేలికి గాయమైంది. మార్నస్ లాబుస్చాగ్నే అతనికి త్రో డౌన్ ఇస్తున్న సమయంలో ఇది జరిగింది. గాయపడిన వెంటనే స్మిత్ ఇబ్బంది పడ్డాడు. ఆ తర్వాత అతనికి నెట్స్‌లో సమయం గడపడం కష్టంగా మారింది. దీంతో వెంటనే మైదానాన్ని విడిచిపెట్టాల్సి వచ్చింది. మీడియా నివేదికల ప్రకారం, నెట్స్ నుంచి నిష్క్రమించిన స్మిత్ గాయాన్ని ఫిజియో పరిశీలించారు. అతని గాయం ఎంత తీవ్రంగా ఉందో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఆస్ట్రేలియా ప్లేయర్లకు గాయం కావడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా కంగారూ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. సైడ్ స్ట్రెయిన్ కారణంగా అడిలైడ్ టెస్టులో ఆస్ట్రేలియా ఈ ఫాస్ట్ బౌలర్ సేవలను పొందడం లేదు. గాయపడక ముందు, స్టీవ్ స్మిత్ పింక్ బాల్‌తో టెస్ట్ మ్యాచ్‌లు ఆడటం గురించి ప్రకటన ఇచ్చాడు. రెడ్ బాల్‌తో పోలిస్తే పింక్ బాల్ ఆడే సమయంలో ఎక్కువ దృష్టి పెట్టాలంటూ చెప్పుకొచ్చాడు. ఈ బంతిని అంచనా వేయడం కష్టం. సీమ్, స్వింగ్ కారణంగా గులాబీ బంతికి వ్యతిరేకంగా బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదంటూ తెలిపాడు. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్‌లో భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య పింక్ బాల్ టెస్టు జరగనుంది. ఇందుకోసం ఇరు జట్లు ప్రాక్టీస్‌లో చెమటోడ్చుతున్నాయి. భారత శిబిరం నుంచి శుభవార్త ఏమిటంటే, గాయాల ఆందోళన లేదు. రోహిత్ శర్మ పునరాగమనంతో జట్టు బలం పెరిగింది. భారత కెప్టెన్ ఏ నంబర్‌లో బ్యాటింగ్ చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది.



# పెళ్లి పీటలెక్కబోతున్న పీవీ సింధు

భారత స్టార్ షట్లర్, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వెంకట దత్తా సాయిని ఆమె పెళ్లి చేసుకో నుంది. ఈ నెల 22న ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 20 నుంచి మ్యారేజ్ ఈవెంట్స్ ప్రారంభంకానున్నాయి. 22న ఉదయ్‌పూర్‌లో వివాహం జరగనుండగా.. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. 'రెండు కుటుంబాలు ఒక్కరికొకరు తెలుసు. కానీ, నెలలోనే అంతా ఖరారైంది. జనవరి నుంచి సింధు షెడ్యూల్ బిజీగా ఉండటంతో ఈ నెల 22న పెళ్లి చేయాలని నిర్ణయించుకు న్నాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్. వచ్చే సీజన్ సింధుకు చాలా ముఖ్యమైనది. త్వరలోనే ఆమె శిక్షణ మొదలుపెట్టనుంది.' అని ఆమె తండ్రి తెలిపారు. దాదాపు రెండున్నరేళ్ల తర్వాత సింధు బీడబ్ల్యూఎఫ్ టైటిల్ నిరీక్షణకు తెరదించిన విషయం తెలిసిందే. ఆదివారం సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ టోర్నీ విజేతగా నిలిచింది. మరుసటి రోజే సింధు మరో గుడ్ న్యూస్ చెప్పింది. మరోవైపు, సింధును పెళ్లి చేసుకోబోతున్న వెంకట దత్తా సాయిది హైదరాబాదే. పోసిడెక్స్ టెక్నాలజీస్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నాడు.




# ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను విరాట్ కోహ్లి తిరిగి అందుకుంటాడు

ఐపీఎల్ మెగా వేలం ముగిసింది. జెడ్డా వేదికగా జరిగిన ఆక్షన్‌లో మొత్తంగా 182 మంది ఆటగాళ్ల కోసం 10 ఫ్రాంఛైజీలు రూ. 639.15 కోట్లు ఖర్చుపెట్టాయి. గత 17 సీజన్లుగా ప్రతిసారి ఫేవరేట్‌గా బరిలోకి దిగి కప్‌ను అందుకోలేక రిక్తహస్తాలతో వెనుదిరుగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి వేలంలో సంయమనంతో వ్యవహరించింది. తొలిసారి స్టార్ ప్లేయర్ల కోసం పోటీపడకుండా పటిష్టమైన తుదిజట్టు నిర్మాణం కోసం ఆర్సీబీ తీవ్రంగా శ్రమించింది. గతంలో స్టార్లను నమ్ముకుని టైటిల్‌ను అందుకోలేకపోయిన బెంగళూరు మేనేజ్మెంట్ తమ ప్రణాళికలను మార్చుకుంది. దూకుడుగా వ్యవహరించకుండా మెగా వేలంలో ఏకంగా రూ. 75 లక్షలను మిగిల్చుకుంది. రెండు ఆర్‌టీఎమ్‌లను ఉపయోగించనే లేదు. మహ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, విల్ జాక్స్‌లను ఆర్‌టీఎమ్‌తో ఆర్సీబీ సొంతం చేసుకోలేదనే పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అయితే వేలంలో ఆర్సీబీ వ్యవహరించిన తీరును టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కొనియాడాడు. అలాగే ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను విరాట్ కోహ్లి తిరిగి అందుకుంటాడని అభిప్రాయపడ్డాడు. "వేలంలో ఆర్సీబీ అద్భుతంగా వ్యవహరించింది. బ్యాలెన్స్‌గా ఉంటూ సంయమనంతో ఎదురుచూశారు. ఎన్నో ఫ్రాంచైజీలు భారీ మె-ుత్తంతో వేలంలోకి వచ్చాయి. వాళ్లు వేలంలో దూకుడుగా ముందుకు వెళ్లారు. కానీ ఆర్సీబీ వద్ద ఎంతో డబ్బు ఉన్నప్పటికీ ఓపికగా వ్యవహరించింది" "మనకు ఎవరు కావాలి? వాళ్ల కోసం మనం ప్రయత్నించాలి. ఓవరాల్‌గా టీమ్ నాకు ముఖ్యం. 12 నుంచి 14 మంది ఆటగాళ్లు కావాలి. మన పరిస్థితుల్లో పనికొచ్చేలా తీసుకోవాలి. ఆర్‌టీఎమ్‌లు ఉన్నా, అవసరం లేకపోతే ఉపయోగించకూడదు. అంతిమంగా నాకు కావాల్సిన ఆటగాళ్లను దక్కించుకోవాలి.. అనే తీరులో వేలంలో ఆర్సీబీ పాల్గొంది" "ఇక విరాట్ కోహ్లి కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకుంటాడని భావిస్తున్నాను. వాళ్లు కెప్టెన్ కోసం వేలంలో వెళ్లలేదు కాబట్టి భావిస్తున్నాను. మరొకరిని నియమించాలని భావిస్తే తప్ప కోహ్లినే కెప్టెన్. కోహ్లి కాకుండా మరో ప్లేయర్ ఆర్సీబీ జట్టు పగ్గాలు అందుకుంటాడని భావించట్లేదు" అని రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ధర- రూ.కోట్లలో)
విరాట్ కోహ్లి (21), జోస్ హేజిల్‌వుడ్ (12.50), ఫిలిప్ సాల్ట్ (11.50), జితేశ్ శర్మ, రజత్ పటిదార్ (11), భువనేశ్వర్ (10.75), లివింగ్‌స్టన్ (8.75), రసిక్ సలాం (6), కృనాల్ పాండ్య (5.75), యశ్ దయాల్ (5), టిమ్ డేవిడ్ (3), బెతెల్, సుయాశ్ శర్మ(2.60), దేవదత్ పడిక్కల్ (2), నువాన్ (1.60), షెఫర్డ్ (1.50), ఎంగిడి (1), స్వప్నిల్ (0.50), స్వస్తిక్, మనోజ్, అభినందన్, మోహిత్ (0.30).

# ఫాస్టెస్ట్ సెంచరీలతో రెచ్చిపోతోన్న ఉర్విల్ పటేల్




భారత్ తరఫున టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఉర్విల్ పటేల్.. ఈ ఫీట్ చేసిన 6 రోజుల తర్వాత మరోసారి అద్భుతం సృష్టించాడు. తాజాగా 36 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 2025లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన తర్వాత అతని బ్యాట్ నుంచి ఇది రెండవ తుఫాను సెంచరీగా నిలిచింది. ఇటీవల నవంబర్ 27న త్రిపురపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. దీంతో రిషబ్ పంత్‌ను ఓడించి టీ20లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇప్పుడు ఉత్తరాఖండ్‌తో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్ తరఫున ఆడిన ఉర్విల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 41 బంతుల్లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉర్విల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో గుజరాత్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును తానే బద్దలు కొట్టాడు. ఉర్విల్ రూ. 30 లక్షల బేస్ ధరతో ఐపీఎల్ వేలంలోకి ప్రవేశించాడు. కానీ, ఏ ఫ్రాంచైజీ అతనిపై ఆసక్తి చూపలేదు. దీంతో అతను అమ్ముడుపోలేదు. కానీ, ఇప్పుడు ఫ్రాంచైజీలు అతని తుఫాన్ ఇన్నింగ్స్‌తో చింతిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుజరాత్ తరఫున ఆదిత్య తారే అత్యధికంగా 26 బంతుల్లో 54 పరుగులు చేశాడు. అతనికి తోడు రవికుమార్ సమర్థ్ 54 పరుగులు చేశాడు. గుజరాత్‌లో విశాల్ జైస్వాల్ 27 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. 108 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ 13.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ పటేల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అతను తన తుఫాను ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. అతడితో పాటు కెప్టెన్ అక్షర్ పటేల్ 18 బంతుల్లో 28 నాటౌట్‌గా నిలిచాడు.





## రష్మిక స్టైల్ మారినట్టు ఉందే!

రష్మిక మందన్న.. వరుస హిట్స్ తో సినీ ఇండస్ట్రీలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. నార్త్ టు సౌత్.. రోజురోజుకు తన ఫ్యాన్ బేస్ ను వేరే లెవెల్ లో పెంచుకుంటున్న ముద్దుగుమ్మ.. చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వరుస షూటింగ్స్ లో పాల్గొంటూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడు పుష్ప 2తో సందడి చేయనున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పుష్ప సీక్వెల్ లో రష్మిక.. శ్రీవల్లి 2.0గా కనిపించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పోస్టర్స్, సాంగ్స్, గ్లింప్సెస్ లో తన లుక్స్ తో ఆకట్టుకున్న ఆమె.. ప్రమోషన్స్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మేకర్స్ నిర్వహించిన పాన్ ఇండియా అన్ని ఈవెంట్స్ లో పాల్గొన్నారు. తన కామెంట్స్ తో అందరి దృష్టిని ఆకర్షించారు. నిన్న హైదరాబాదులోని యూసఫ్ గూడ పోలీస్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఈవెంట్ లో రష్మిక.. ఓ రేంజ్ లో సందడి చేశారు. స్టేజ్ పై క్యాట్ వాక్ చేసిన ఆమె తన స్టెప్పులతో అలరించారు. గ్లామరస్ లుక్స్ తో ఫిదా చేశారు. అదే సమయంలో వేడుకను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగు మూవీ టీమ్ అందరి కోసం ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. దీంతో రష్మిక మాట్లాడిన వీడియో బిట్స్ ఇప్పుడు నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి. ఆ సమయంలో రష్మిక స్లాంగ్.. కొత్తగా అనిపిస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. తెలంగాణ స్లాంగ్ లో విజయ్ దేవరకొండ మాట్లాడినట్లే రష్మిక స్లాంగ్ అనిపిస్తోందని అంటున్నారు. ఆమె వాయిస్, మాట్లాడే విధానంలో చాలా మార్పు వచ్చినట్లు తెలుస్తోందని చెబుతున్నారు. విజయ్ దేవరకొండతో అలా మాట్లాడి.. రష్మిక స్లాంగ్ కూడా మారినట్లు ఉందని ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. అయితే ఆమె కర్ణాటకకు చెందిన ముద్దుగుమ్మ అని తెలిసిందే. కానీ ఇప్పుడు తెలుగు బాగానే నేర్చుకున్నట్లు అనిపిస్తుంది. చాలా పదాలు కరెక్ట్ గానే తెలుగులో పలికారు రష్మిక. మొత్తానికి పాన్ ఇండియా లెవెల్ లో అన్ని భాషలు నేర్చుకుంటున్నారేమో మరి! అయితే విజయ్ దేవరకొండ, రష్మిక రిలేషన్ లో ఉన్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. దీనిపై వారిద్దరూ ఎలాంటి ప్రకటన ఇవ్వక పోయినప్పటికీ పలు పిక్స్ దానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి! రీసెంట్ గా రష్మిక పుష్ప-2 చెన్నై ఈవెంట్ లో తాను ఇండస్ట్రీ వ్యక్తితో రిలేషన్ లో ఉన్నట్లు ధ్రువీకరించారు. మరెప్పుడు ఓపెన్ గా ప్రకటిస్తారో చూడాలి.

## ఎల్లో ఎల్లో శ్రద్ధా ఫెల్లో

సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. 2008లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు ఇప్పటికీ సినిమాలు, సిరీస్‌ల్లో అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ కన్నుల విందు చేస్తోంది. సినిమాలతో కంటే ఈమెకు అందాల ఆరబోత ఫోటోలతో ఎక్కువ పాపులారిటీ వచ్చింది అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే మరోసారి ఈ అమ్మడు అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఈసారి ఎల్లో డ్రెస్‌లో మెరిసిన శ్రద్ధా ని చూసి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. రెగ్యులర్‌గా శ్రద్ధా దాస్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం, అవి సోషల్ మీడియాలో వైరల్ కావడం చాలా కామన్‌గా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదే జరిగింది. ఈసారి ఎల్లో డ్రెస్‌లో కన్నుల విందు చేస్తోంది. ఎల్లో ఎల్లో అంటూ ఈ అమ్మడి అందాన్ని ఎన్నో రకాలుగా అభిమానులు వర్ణిస్తూ వస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే ఈమె అందాల ఫోటోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టైట్ డ్రెస్‌లో థైస్ అందాలను చూపడంతో పాటు, క్లీ వేజ్ షో చేస్తున్న శ్రద్ధా అందాల జాతరకి అంతా వావ్ అంటూ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఈ ఫోటోలు శ్రద్ధా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని గంటల్లోనే వేలల్లో లైక్స్ పడ్డాయి. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్ సంఖ్యను అంతకంతకు పెంచుకుంటూ వస్తోంది. హీరోయిన్‌గా పెద్దగా ఆఫర్లు రాకున్నా ఇలా అందాల ఆరబోత పోటోలతో ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది.



## బికినీలో మరిగిస్తున్న స్టార్ కిడ్

ఇంకా ఒకటో సినిమా అయినా రిలీజ్ కాకముందే గుండెలు మరిగిస్తోంది షానయా కపూర్. నటుడు సంజయ్ కపూర్ నటవారసురాలు షానయ. సంజయ్ .. కరిష్మా కపూర్ ను పెళ్లాడక ముందు మొదటి భార్య మహీప్ కపూర్ నుంచి జన్మించిన స్టార్ కిడ్. షానయ ఓ భారీ చిత్రంతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోందని ఇంతకుముందు ప్రచారమైంది. కానీ అది అనూహ్యంగా మిడిల్ డ్రాప్ అవ్వడంతో నటవారసురాలు తీవ్రమైన డిప్రెషన్ కి లోనైంది.

రస్కిన్ బాండ్ చిట్టి కథ అయిన 'ది ఐస్ హావ్ ఇట్' ఆధారంగా రూపొందించిన మ్యూజికల్ డ్రామా చిత్రం 'ఆంఖోన్ కి గుస్తాఖియాన్'లో షానయ కపూర్ నటిస్తోంది. ప్రతిభావంతుడైన విక్రాంత్ మాస్సే సరసన నటిస్తోంది. స్టార్‌కిడ్ షానయ ఈ చిత్రంలో థియేటర్ ఆర్టిస్ట్‌గా కనిపిస్తుందని తెలిసింది. ట్వెల్త్ ఫెయిల్ తో సంచలనం సృష్టించిన విక్రమ్ మాస్సే ఇందులో అంధ సంగీతకారుడిగా కనిపిస్తాడు. జాలి, దయ, స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాం.. మానవ సంబంధాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. బ్రోకెన్ బట్ బ్యూటిఫుల్ , అపరాన్ వంటి ప్రాజెక్ట్‌లకు పాపులరైన సంతోష్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. నిరంజన్ అయ్యంగార్, మాన్సీ బాగ్లా వంటి ప్రశంసలు పొందిన రచయి-ఎతలు ఈ చిత్రానికి రచయితలుగా పని చేస్తున్నారు. ముంబై , యూరప్‌లో షూటింగ్‌ను షానాయ - విక్రాంత్ పై ప్రారంభిస్తారని కథనాలొచ్చాయి. ఈ చిత్రాన్ని 2025 మధ్యలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986